నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

ఆదివారం 8 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 8, 2023

KAMAREDDY

పేజీలు : 12
PAGES

మినీ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు కేటీఆర్, వేముల, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీ పాటిల్



సభకు తరలివచ్చిన ప్రజలు

అభివాదం చేస్తున్న కేటీఆర్



# కొడితే ప్రతిపక్షాల దిమ్మ తిరగాలె..

- కామారెడ్డికి కేసీఆర్ రాక చారిత్రాత్మకం
- కేసీఆర్ పోటీతో కాంగ్రెస్, బీజేపీకి డిపాజిట్లు గల్లంతు ఖాయం
- దేశంలోనే అత్యధిక మెజార్టీ ఇచ్చి చరిత్ర సృష్టించాలె..
- కామారెడ్డి నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా చేస్తా.. ఆ బాధ్యత నేనే తీసుకుంటా..
- బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మధ్య పేజీల్లో

**కామారెడ్డి నుంచి** సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్నట్లు ప్రకటించడంతో రాష్ట్రం దృష్టంతా ఇక్కడే ఉంది.. దేశంలోనే అత్యధిక మెజార్టీ ఇచ్చి కామారెడ్డి బిడ్డలు రికార్డు సృష్టించాలని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. కొడితే ప్రతిపక్షాలకు దిమ్మ తిరగాలె.. వారి డిపాజిట్లు గల్లంతు కావాలె. ఎంత మెజార్టీ ఇస్తే అంత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. శనివారం కామారెడ్డికి వచ్చిన ఆయన.. మంత్రి వేముల, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీ పాటిల్‌తో కలిసి మినీ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. కేసీఆర్ సంక్షేమ పాలన గురించి వివరిస్తూనే, కాంగ్రెస్, బీజేపీ తీరును ఎండగట్టారు. సినిమా డైలాగ్‌లతో కార్యకర్తలను ఉత్సాహపరుస్తూనే, వారికి మార్గదర్శనం చేశారు. గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని సూచించారు.

– నిజామాబాద్, అక్టోబర్ 7
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/కామారెడ్డి

## మెజార్టీ ఎంత ఇస్తే.. అంత అభివృద్ధి

“**దేశంలోనే** రికార్డు సృష్టించేందుకు కామారెడ్డి ముందుకు రావాలి. భారీ మెజారిటీ ఇవ్వండి. పని కూడా అంతే స్థాయిలో తీసుకోండి. మీరు ఎంత మెజారిటీ ఇస్తే అంత భారీగా నిధులిచ్చే బాధ్యత నాది. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా.. ఆ బాధ్యత నేనే తీసుకుంటా.. ప్రతి గ్రామ మేనిఫెస్టో తయారు చేసి, ఏం కావాల్నో నాకివ్వండి. ఇప్పుడు ఏమున్నది.. ఇంకా ఏం కావాలో తయారు చేయండి. ప్రతి వార్డులో పనులు చేశాం. చేయాల్సినవి మరిన్ని ఉంటాయి. మీ మాట నిలబెట్టే బాధ్యత నాది.

– కేటీఆర్

వర్నిలో గృహలక్ష్మి లబ్ధిదారులతో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి



# సంక్షేమ పథకాలే ప్రభుత్వానికి అండ

-వివరాలు 8 లో..

**దేశంలో** ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే అనేక పథకాలు అమలవుతున్నాయని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్న ప్రభుత్వానికి అండగా నిలువాలని పిలుపునిచ్చారు. వర్నిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో 1434 మందికి గృహలక్ష్మి మంజూరు పత్రాలను అందజేశారు. తిర్మలాపూర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించారు.

– వర్ని/బాన్సువాడ రూరల్, అక్టోబర్ 7

# ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు

-వివరాలు 8 లో..



సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభిస్తున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల

- నియోజకవర్గంలో రూ.వందల కోట్లతో అభివృద్ధి పనులు
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల
- నాగిరెడ్డిపేట, సదాశివనగర్ మండలాల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభం